జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు


9440231967, 7989694528



నిజామాబాద్ మంగళవారం 23 జూన్ 2026 సంపుటి : 16 సంచిక : 140 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, ప్రత్యేక దినాలు : అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం, ఐక్యరాజ్యసమితి పబ్లిక్ సర్వీస్ డే, సూర్య చంద్రుల సమయాలు, సూర్యోదయం : 5:27 సూర్యాస్తమయం : 6:31 , చంద్రోదయం: 1:07 చంద్రాస్తమయం : 1:07 పంచాంగం తిథి : శుద్ధ నవమి రా. 7:32 వరకు, తర్వాత దశమి, నక్షత్రం : హస్త మ. 3:22 వరకు, తర్వాత చిత్త, యోగం : వరీయాన్ మ. 2:06 వరకు, తర్వాత పరిఘ, కరణం: బాలవ ఉ. 7:31 వరకు, తర్వాత కౌలవ రా. 7:32 వరకు, తర్వాత తైతుల

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# వానాకాలంలోనూ ఎండల జోరు

## ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి

## 40 డిగ్రీలకు పైగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు

## ఎల్‌నినో ఎఫెక్టే కారణం

## కమ్ముకోని మబ్బులు.. జాడ లేని వానలు

కారుమబ్బులు.. వాన చినుకులు.. చల్లని గాలులతో ఆహ్లాదకర వాతావరణం ఉండాల్సిన వానాకాలంలో పూర్తిగా ప్రతికూల పరిస్థితి కనిపిస్తున్నది. ఉక్కపోత ఉక్కిరి బిక్కిరి చేస్తున్నది. భానుడు సెగలు కక్కుతున్నాడు. సూర్య ప్రతాపానికి ఇంకా ఎండాకాలంలోనే ఉన్నామనిపిస్తున్నది. వేడికి ఇంట్లో ఉండలేం.. బయటకు వెళ్లలేమన్నట్లుగా పరిస్థితి తయారైంది. తొలకరి వర్షాలు పలుకరించాల్సిన తరుణంలో ఎండలు దంచి కొడుతున్నాయి. జూన్ మూడో వారం దాటినా.. వానలు మాత్రం ముఖం చాటేశాయి. దీనికంతటికీ కారణం ఎల్‌నినో ప్రభావమేనని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

**మండుటెండలు.. వేడిగాలులు..**

వాస్తవానికి రోహిణి కార్తెలో దంచి కొట్టే ఎండలు మృగశిర కార్తెలో తగ్గుముఖం పడుతాయి. జూన్ రెండో వారం ఆరంభంలో ప్రారంభమయ్యే మృగశిర కార్తెలోనే తొలకరి జల్లులు కురుస్తాయి. అయితే, ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈసారి వర్షాల జాడ కరువైంది. ఒకటి, రెండు జల్లులు మాత్రమే కురిశాయి. ఇక ఆరుద్ర కార్తె ప్రారంభమవుతున్న తరుణంలోనూ ఎండలు తగ్గకపోవడం, వానలు ముఖం చాటేయడంతో ఉమ్మడి జిల్లా ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దంచి కొడుతున్న ఎండలకు తోడు వేడి గాలులు ఇబ్బంది పెడుతున్నాయి. ఉదయం 6 గంటలకే భానుడు ప్రతాపం చూపుతుండగా, రాత్రి 7 గంటల దాకా ఎండ వేడిమి తగ్గడం లేదు. మధ్యాహ్నం వేళ రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి.

**వాతావరణ మార్పులతోనే..**

వాస్తవానికి జూన్ ఆరంభం నుంచే వాతావరణం చల్లబడుతుంది. నైరుతి రుతుపవనాల రాకతో తొలకరి వర్షాలు కురుస్తాయి. సూర్య ప్రతాపం తగ్గి ఆహ్లాదకర వాతావరణం ఏర్పడాల్సిన తరుణంలో.. ఎల్‌నినో ప్రభావం ఇంకా వానాకాలం కాస్త ఎండాకాలాన్ని తలపిస్తున్నది. జూన్ మూడో వారంలోనూ పగటి పూట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా, రాత్రివేళ 30 డిగ్రీల దాకా నమోదవుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. మండుటెండలకు తోడు వేడి గాలులు వీస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్లోబల్ వార్మింగ్ కారణంగా పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నినో ప్రభావం మనపై తీవ్రంగానే పడింది.



# అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్




పోలీసుల ఆపరేషన్ కవచ్ సక్సెస్

సదాశివనగర్ ఆలయ చోరీ కేసు ఇద్దరు అంతర్-జిల్లా నేరస్థుల పట్టివేత

దేవత వెండి కండ్లు, నగదు, నేరానికి ఉపయోగించిన బైక్ స్వాధీనం

తొమ్మిది పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలు..

జైలుకెళ్లినా మారని బుద్ధి పోలీసుల ఆపరేషన్ కవచ్‌తో మరోసారి జైలుకు!

# గొల్లపల్లి గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు



20 లక్షల సీసీ రోడ్డు ప్రారంభం,

మహిళా శక్తి భవనానికి శంకుస్థాపన

కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు

డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్

# కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషి

మండల కాంగ్రెస్ కమిటీలకు కొత్త అధ్యక్షుల నియామకం

నూతన అధ్యక్షులకు ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి శుభాకాంక్షలు

7 మండలాలకు అధ్యక్ష పగ్గాలు

పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచన

కలిసికట్టుగా ముందుకు వెళ్లాలి

నిజామాబాద్ రూరల్( ప్రజా జ్యోతి ) జూన్ 22నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి రాష్ట్ర పార్టీ నాయకత్వం మండల కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షులను నియమించిన సందర్భంగా నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డా. ఆర్. భూపతి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

నూతనంగా నియమితులైన మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ కార్యకలాపాలను విస్తరించి, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నియమితులైన మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు:

డిచ్‌పల్లి మండలంలి -- శ్రీ అంబర్ సింగ్ రాథోడ్

నిజామాబాద్ రూరల్ మండలం -- శ్రీ మూత జనార్ధన్

జక్రాన్‌పల్లి మండలంలి -- శ్రీ గడ్డం సంజీవ్ అలియాస్ గడ్డం సురేష్

ఇందల్వాయి మండలం -- శ్రీ చింతల కిషన్ నేత

ధర్పల్లి మండలం -- శ్రీ గాదె నరేష్

సిరికొండ మండలంలి -- శ్రీ రోండ్ల గోవర్ధన్ రెడ్డి

పార్టీ అధిష్ఠానం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కాంగ్రెస్ పార్టీ విజయానికి మరియు ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ఆకాంక్షించారు. కాగా తమపై నమ్మకంతో అధ్యక్ష పగ్గాలు



అప్పగించడం పట్ల ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డికి నూతన అధ్యక్షులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌తో మరో కుటుంబానికి ఆర్థిక భరోసా

ఎమ్మెల్యే మదన్ మోహన్ చేతుల మీదుగా నందివాడ గ్రామానికి చెందిన షేక్ రజియా బేగంకు రూ.1.28 లక్షల చెక్కు అందజేత ఆపదలో ఉన్న కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోంది

ఎమ్మెల్యే మదన్ మోహన్




రాష్ట్ర ప్రభుత్వం పేదలు, నిరుపేదలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో మందికి జీవనాధారంగా మారుతోందని గౌరవ ఎమ్మెల్యే మదన్ మోహన్ పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అర్హ కుటుంబానికి అండగా నిలుస్తోందని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఈరోజు గౌరవ ఎమ్మెల్యే మదన్ మోహన్ చేతుల మీదుగా నందివాడ గ్రామానికి చెందిన షేక్ రజియా బేగంకు రూ.1,28,000 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. చెక్కును అందుకున్న లబ్ధిదారురాలు, ఆమె కుటుంబ సభ్యులు ప్రభుత్వం, ముఖ్యమంత్రి మరియు ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద ప్రజలు అనారోగ్యం, ప్రమాదాలు, అత్యవసర వైద్య చికిత్సలు లేదా ఇతర క్లిష్ట పరిస్థితుల కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ వారికి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడం, సంక్షేమ పథకాల లబ్ధిని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా మరింత నిబద్ధతతో పనిచేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

చెక్కు పంపిణీ కార్యక్రమంలో నందివాడ గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జంగ మమత, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల సాయిలు, ఉపాధ్యక్షుడు మంత్రి నారాయణ, సంతోష్ రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈగ హరీష్ రెడ్డి, తాటిపాముల సరోజన, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలాగే జిల్లా కాంగ్రెస్ నాయకుడు జుగంటి వెంకట్ రెడ్డి, మండల నాయకులు షౌకత్ బాయ్, రాజీవ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వేలాది కుటుంబాలు అత్యవసర సమయంలో ఆర్థిక ఊరట పొందుతున్నాయని, పేద ప్రజలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

కార్యక్రమం అనంతరం లబ్ధిదారురాలిని నాయకులు అభినందించి, ఆమె కుటుంబానికి భవిష్యత్తులో కూడా ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని భరోసా ఇచ్చారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సేవలే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి కొనసాగుతుందని నాయకులు పేర్కొన్నారు.

# అగ్నివీర్ ఉద్యోగాలకు ఎంపికైన యువకులకు సన్మానం

రాజంపేట యువతకు ఆదర్శంగా నిలిచిన ముగ్గురు యువకులు

-- యువ నాయకుడు దగ్గరి స్వామి అభినందనలు

పట్టుదల, క్రమశిక్షణతో కృషి చేస్తే ఏ లక్ష్యమైనా సాధించవచ్చు

దగ్గరి స్వామి



**కామారెడ్డి రూరల్ జూన్ 22 (ప్రజా జ్యోతి):** దేశ సేవే పరమావధిగా భావించి కష్టపడి సాధన చేసిన యువతకు అగ్నివీర్ ఉద్యోగాలు గొప్ప అవకాశం అని, లక్ష్యసాధనకు అంకితభావం, క్రమశిక్షణ, నిరంతర శ్రమే విజయానికి మార్గమని యువ నాయకుడు దగ్గరి స్వామి అన్నారు. రాజంపేట మండల కేంద్రానికి చెందిన ముగ్గురు యువకులు అగ్నివీర్ ఉద్యోగాలకు ఎంపిక కావడంతో వారికి ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల యువతకు కూడా అపారమైన ప్రతిభ ఉందని, సరైన ప్రణాళికతో కృషి చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలను సులభంగా సాధించవచ్చని పేర్కొన్నారు. అగ్నివీర్‌గా ఎంపికైన యువకులు రాజంపేట మండలానికి, తమ కుటుంబాలకు గర్వకారణంగా నిలిచారని కొనియాడారు.

దేశ సేవ చేయాలనే సంకల్పంతో కష్టపడి విజయాన్ని సాధించిన ఈ యువకులు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. ప్రస్తుతం పోటీ ప్రపంచంలో ఉద్యోగం సాధించాలంటే కష్టపడటంతో పాటు శారీరక దారుఢ్యం, మానసిక ధైర్యం, క్రమశిక్షణ ఎంతో అవసరమని యువతకు సూచించారు.

గ్రామానికి చెందిన మరెందరో యువకులు కూడా సైన్యం, పోలీసు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యువతకు అవసరమైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం, సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని దగ్గరి స్వామి హామీ ఇచ్చారు.

సన్మాన కార్యక్రమంలో అగ్నివీర్ ఉద్యోగాలకు ఎంపికైన యువకులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి అభినందించారు. గ్రామ ప్రజలు, యువకులు వారిని హర్షధ్వానాలతో అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తమ్మల మహేష్, భాస్కర్, సతీష్, జమిల్, నరేష్, వంశీ, మోక్ష తదితరులు పాల్గొని అగ్నివీర్‌గా ఎంపికైన యువకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్యక్రమం ముగింపులో యువత దేశభక్తితో ముందుకు సాగుతూ సమాజానికి సేవ చేయాలని, విజయాన్ని సాధించిన వారిని చూసి మరింత మంది యువకులు ప్రేరణ పొందాలని నాయకులు ఆకాంక్షించారు. రాజంపేట నుంచి మరింత మంది యువత ఉన్నత ఉద్యోగాలు సాధించి మండలానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు.

## సిరికొండ మండలం ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా : రొక్కం సంపత్ రెడ్డి



**సిరికొండ ( ప్రజా జ్యోతి )జూన్ 22** సిరికొండ మండల ఉపసర్పంచుల పోరం అధ్యక్షుడిగా గడ్కోల్ ఉపసర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా రొక్కం సంపత్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ఉపసర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు మండలంలోని ఉప సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అందర్నీ కలుపుకొని ఫోరం బలోపేతం చేస్తానని అన్ని గ్రామాల అభివృద్ధికి, స్థానిక సంస్థల బలోపేతానికి సమస్యలు ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకెళ్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఉపసర్పంచులు రొండ్ల గోవర్ధన్ రెడ్డి, ధోని మోహన్, అయినాల శ్రీకాంత్, ఏనుగు రాజేందర్, అన్ని గ్రామాలకు ఉప సర్పంచ్లు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షులుగా చింతల కిషన్

. ప్రజల సేవకే అంకితం అంటూ

..నూతన అధ్యక్షులు చింతల కిషన్



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) జూన్. 22** ఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా తిర్మాన్ పల్లి గ్రామ సర్పంచ్ చింతల కిషన్ ను నియమించినట్లు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో నూతనంగా అధ్యక్షులుగా నియామకమైన చింతల కిషన్ మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో మండల అధ్యక్షులుగా నియమించడం పట్ల ఆనందంగా ఉందన్నారు. తనని అధ్యక్షులుగా నియమించిన తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,స్థానిక నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి సహకారంతో మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా చూడడమే తమ ధ్యేయమన్నారు.మండలంలోని కార్యకర్తలతో కలిసిమెలిసి ఉంటూ ప్రజలకు సేవ చేయడంలో ముందు ఉంటానని తెలిపారు. దీనికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకుల సహకారం ఉండాలన్నారు.నిరంతరం పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలలోకి బలంగా తీసుకెళ్లడమే ప్రధాన లక్ష్యమన్నారు.

## సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి సత్యశోధక్ నర్సయ్య ఔదార్యం

తమ్ముడి జ్ఞాపకార్థం అన్నయ్య ఔదార్యం -- ప్రభుత్వ పాఠశాలకు రూ.1.50 లక్షలతో ఆధునిక వంటశాల నిర్మాణం

చదివిన బడి రుణం తీర్చుకున్న సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ రావుట్ల నర్సయ్య



**సిరికొండ ( ప్రజా జ్యోతి )** జూన్ 22 సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కొత్తగా వెలిసిన కిచెన్ షెడ్ గోడలపై రెండు పేర్లు చెరగని అక్షరాలతో నిలిచాయి --- రావుట్ల నర్సయ్య, రావుట్ల చిన్న నర్సయ్య. సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ రావుట్ల నర్సయ్య, ఆయన తమ్ముడు రావుట్ల చిన్న నర్సయ్య ఈ ఇద్దరు సోదరులు ఇదే పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. రావుట్ల నర్సయ్య 1985--86 నుండి 1991--92 వరకు, రావుట్ల చిన్న నర్సయ్య 1989--90 నుండి 1994--95 వరకు ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు ఇక్కడే చదువుకున్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాత కూడా తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలను, బాల్య జ్ఞాపకాలను మరువలేదు. 2020లో అనారోగ్యంతో తమ్ముడు చిన్న నర్సయ్య అకాల మరణం చెందడంతో, ఆయన జ్ఞాపకాలను శాశ్వతంగా నిలుపుకోవాలని అన్నయ్య రావుట్ల నర్సయ్య సంకల్పించారు. ఆ సంకల్పమే ఇప్పుడు విద్యార్థులకు ఉపయోగపడే సేవా కార్యక్రమంగా రూపుదిద్దుకుంది. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా, తమ్ముడి జ్ఞాపకార్థం రూ.1,50,000 వ్యయంతో ఆధునిక వంటశాల (కిచెన్ షెడ్) నిర్మించి పాఠశాలకు అందజేశారు. మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఈ వంటశాల ఎంతో ఉపయోగపడనుంది. వంట సామగ్రి, పాత్రలను భద్రపరిచేందుకు ప్రత్యేక స్థలం, వంట చేసేందుకు సౌకర్యవంతమైన గది, విద్యార్థులకు భోజనం వడ్డించేందుకు అనువైన ఏర్పాట్లతో ఈ వంటశాల నిర్మించబడింది.రావుట్ల నర్సయ్య మాటల్లో... "జన్మనిచ్చిన తల్లిదండ్రులను, పుట్టి పెరిగిన గ్రామాన్ని, చదివిన పాఠశాలను మనిషి ఎన్నటికీ మరువకూడదు. మనం ఎంత చేసినా వాటి రుణం పూర్తిగా తీర్చలేం. నేడు నేను ఉన్న స్థితికి చేరుకోవడంలో ఈ పాఠశాల పాత్ర ఎంతో గొప్పది. తమ్ముడు లేని లోటును ఎప్పటికీ భర్తీ చేయలేను. కానీ ఆయన జ్ఞాపకం చిరస్థాయిగా నిలిచేలా, మన బడికి ఉపయోగపడే ఒక మంచి పని చేయాలనే ఆలోచనతో ఈ వంటశాలను నిర్మించాను. ఇది కేవలం ఒక నిర్మాణం కాదు... నేను చదివిన బడికి, నన్ను తీర్చిదిద్దిన గురువులకు అర్పించే చిన్న కృతజ్ఞత.""తమ్ముడి జ్ఞాపకాన్ని సేవగా మలిచి, చదివిన బడి రుణాన్ని కృతజ్ఞతగా తీర్చుకున్న రావుట్ల నర్సయ్య ఔదార్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకం."

## ప్రతిభావంతులకు గ్రామపంచాయతీ సన్మానం



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల జూన్ 23:** ఏర్గట్ల గ్రామానికి చెందిన విద్యార్థులు, క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి గ్రామానికి మంచి పేరు తీసుకురావడంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఈసెట్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంకు సాధించిన దొబ్బల రేస్వాంత్ (తండ్రి రాజన్న), ఎన్‌సీసీ తెలంగాణ ఫైరింగ్ విభాగంలో ప్రతిభ చాటిన సుధనవేని సాత్విక (తండ్రి శ్రీనివాస్ గౌడ్), జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన కనగుర్తి బాలమణి (తండ్రి ఎల్లయ్య)లను ఏర్గట్ల గ్రామపంచాయతీ ప్రత్యేకంగా అభినందించింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొలిప్యాక ఉపేందర్, ఉప సర్పంచ్ సున్నపు లక్ష్మి శ్రీనివాస్, వార్డు సభ్యులు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. గ్రామ యువత విద్య, క్రీడా రంగాల్లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి గ్రామానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం సన్మానితులను అభినందిస్తూ గ్రామ ప్రజలు, యువకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇందల్వాయిలో విత్తనవేళ కార్యక్రమం రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఏవో అపూర్వ పిలుపు



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) జూన్. 22** ఇందల్వాయి జూన్ 22 ఖరీఫ్ 2026 సాగు సీజన్ ను దృష్టిలో ఉంచుకొని రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎంపిక పంటల ప్రణాళిక ప్రభుత్వం సూచనలపై అవగాహన కల్పించేందుకు ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి రైతు వేదిక లోలం రైతు వేదిక నల్లవెల్లి రైతే వేదికలలో జూన్ 23.2026 నా విత్తన వేల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారి ఏవోబి అపూర్వ తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభమై సాయంత్రం వరకు కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు. రైతులకు అందుబాటులో ఉన్న వివిధ పంటల విత్తనాల వివరాలతో పాటు ప్రభుత్వం సూచించిన ఏడు సన్న రకాల వరి విత్తనాలపై ప్రత్యేక అవగాహన కల్పించినట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా విత్తనాల నాణ్యత గుర్తింపు సరైన విత్తనాల ఎంపిక ఆధునిక సాగు పద్ధతుల పంట నమోదు ప్రక్రియ. రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలపై వ్యవసాయ శాఖ అధికారులు వివరించుకున్నట్లు ఆమె చెప్పారు. మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏవో బి అపూర్వ కోరారు రైతులకు వ్యవసాయ సంబంధిత సందేహాలకు సమాధానాలు అవసరమైన సాంకేతిక సూచనలు కూడా కార్యక్రమంలో అందించనున్నట్లు తెలిపారు.

## నందిపేట బస్టాండ్‌లో వృద్ధురాలి బంగారు గుండ్ల పేరు చోరీ.

బస్ ను పోలీస్ సేషన్ తరలించి తనిఖీ చేసిన దొరకని సొత్తు.



**(నందిపేట ప్రజాజ్యోతి ),:** నందిపేట బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న వృద్ధురాలి మెడలోని బంగారు గుండ్ల పేరు చోరీకి గురైంది. భాద్గుణ గ్రామానికి చెందిన సాయమ్మ (87) సోమవారం సాయంత్రం 5.40 గంటలకు నందిపేట నుంచి స్వగ్రామానికి వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు ఎక్కారు. కొద్దిసేపటికే మెడలో ఉన్న బంగారు గుండ్ల పేరు కనిపించకపోవడంతో ఆందోళనకు గురై పోలీసులకు సమాచారం అందించారు.

వెంటనే పోలీసులు బస్సును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రయాణికులందరినీ కిందకు దించి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించినా బంగారు ఆభరణం లభించలేదు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గత వారం నవీపేటలో కూడా వృద్ధురాలి బంగారు ఆభరణాలు చోరీకి గురైన ఘటన జరిగినట్లు సమాచారం. ప్రయాణాల్లో మహిళలు అప్రమత్తంగా ఉండాలని నందిపేట ఎస్సై వినయ్ సూచించారు. మెడలో బంగారు ఆభరణాలు ధరించినప్పుడు వాటిని కొంగు లేదా వస్త్రంతో కప్పి ఉంచుకోవాలని, విలువైన వస్తువుల విషయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి: విద్యార్థులకు పోలీసుల అవగాహన



**?కమ్మర్‌పల్లి (ప్రజాజ్యోతి), జూన్ 22:** ?అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కమ్మర్‌పల్లి మండలంలోని బషీరాబాద్ గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో సోమవారం పోలీసుల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు, కమ్మర్‌పల్లి ఎస్.ఐ సి.హెచ్. సతీష్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ?ఈ సందర్భంగా ఎస్.ఐ సతీష్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్‌కు బానిస కావడం వల్ల వ్యక్తిగత జీవితం మరియు కుటుంబాలు ఏ విధంగా దెబ్బతింటాయో తెలియజేశారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. మాదకద్రవ్య రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వానలు కురవాలని కప్పతల్లి ఆట ప్రకృతి దేవతలకు మొక్కిన ముల్లంగి గ్రామస్తులు

కప్పతల్లి ఆట దేవతలకు జలాభిషేకం



**డిచ్ పల్లి ప్రజాజ్యోతి జూన్ 22** డిచ్పల్లి మండలం ముల్లంగి గ్రామంలో వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట ఆడరు, దేవతలకు జలాభిషేకం చేశారు. ముల్లంగి గ్రామంలో సోమవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో వర్షాలు కురవాలని ప్రజలను సుభిక్షంగా ఉంచాలని కోరుతూ కప్పతల్లి ఆట కార్యక్రమన్ని చేపట్టారు. గ్రామ వీధుల గుండా డప్పు చప్పులతో ఇంటింటా తిరుగుతూ ఉంటే మహిళలు బిందెలతో నీళ్ళు పోసి జిలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు లోలం నితిన్, క్యాషియర్ శేఖర్, సర్పంచ్ సుదం శ్రీనివాస్, ఉప సర్పంచ్ అశోక్, వీడిసి సభ్యులు గ్రామ యువకులు నవీన్, సుమన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ మంజూరు చేయండి

ప్రజావాణిలో బట్టాపూర్ ఉపసర్పంచ్ వినతి



**ప్రజా జ్యోతి,ఏర్గట్ల, జూన్ 22:** బట్టాపూర్ గ్రామంలో త్రాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని శాశ్వతంగా నీటి సమస్య తీర్చడానికి తమ గ్రామానికి 80 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ ను మంజూరు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఏర్గట్ల మండలం బట్టా పూర్ గ్రామ ఉపసర్పంచ్, ఉపసర్పంచ్ ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడ్ దయానంద్ సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ గ్రామంలో రోజురోజుకీ నీటి సమస్య ఎక్కువ అవుతుందని గ్రామంలో త్రాగు నీటి సమస్యతో మహిళలు, ప్రజలు చాలా ఇబ్బంది ఎదుర్కొంటుందని ఆయన వాపోయారు అధికారులు వెంటనే తమ గ్రామాన్ని సందర్శించి వాటర్ ట్యాంకును మంజూరు చేసి గ్రామంలో త్రాగునీటి ఏద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ తో పాటు ఎంపీ, ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేశారు. దీనితోపాటు గ్రామంలో మురికి కాలువలు,సీసీ రోడ్డులు లేక ప్రజలు చాలా అవస్థకు గురవుతున్నారని గ్రామంలోని పలు వీధి సందులతోపాటు ఇందిరమ్మ కాలనీలో సీసీ రోడ్డులు, డ్రైనేజీలు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని అయినా జిల్లా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వపాఠశాలలను కుదించేనిర్ణయాన్ని రాష్ట్రప్రభుత్వం వెనక్కితీసుకోవాలి






**నిజామాబాదుప్రజాజ్యోతి జూన్ 22:** అదనంగా నూతన సంక్షేమ హాస్టల్స్ నీ ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలను కల్పించాలి ఈరోజు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా సంవత్సరం ప్రారంభించిన ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించడంలో వైఫల్యంగా మారిందని అన్నారు. అదేవిధంగా సంక్షేమ హాస్టల్స్ లలో సమస్యలకు నిలయంగా మారాయని వెంటనే సంక్షేమ హాస్టల్స్ ని మరమ్మత్తులు చేయాలని మరియు కేటాయించిన నిధులను విడుదల చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ భుజంగరావు గారికి వినతిపత్రం అందించడం జరిగింది. అదేవిధంగా నిజాంబాద్ జిల్లా వ్యాప్తంగా పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ ని ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలో ఇష్టానుసారంగా అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాలలపై డీఈవో ఎంఈఓ లు చర్యలు తీసుకుపోవడానికి కారణం ఏమిటని వారిని ప్రశ్నించారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలు బాహటంగా పుస్తకాలు అమ్ముతున్న డీఈవో ఎంఈఓ లు చర్యలు తీసుకోకపోవడంలో మతలాబు ఏంటని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ పాఠశాలలను 27 వేల నుండి 4 వేలకు తగ్గిస్తామని అనడం హాస్యాస్పదం అన్నారు. ప్రభుత్వ పాఠశాలను విద్యార్థులు లేరని మూసేస్తే భవిష్యత్తు విద్యార్థి లోకం ఈ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు దీపిక, జిల్లా కమిటీ సభ్యులు గోవింద నాయక్, రాజు, వినీత్, తదితరులు పాల్గొన్నారు.

## బి ఎల్ ఓ లకు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన తాసిల్దార్ బాలయ్య



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) జూన్. 22** ఇందల్వాయి తాసిల్దార్ కార్యాలయంలో బి ఎల్ ఓ లకు సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడము జరిగినది ఇట్టి శిక్షణ కార్యక్రమంలో ఈనెల 25 నుండి జరిగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ విజయవంతంగా చేయాలని కోరడం జరిగింది తేదీ ఒకటి ఏడు 1987 ముందు పుట్టిన వారు ఓటరు వారి యొక్క సొంత గుర్తింపు కార్డు ఇస్తే సరిపోతుంది అలాగే తేదీ ఒకటి ఏడు 87 నుండి 2 12 2024 మధ్యల పుట్టిన వారు రెండు గుర్తింపు కార్డులు అనగా ఓటర్ ది వాళ్ళ మదర్ లేదా ఫాదర్ గుర్తింపు కార్డు ఇస్తే సరిపోతుంది అలాగే రెండు 12 2004 తరువాత పుట్టిన వారు అతనిదివాళ్ల మదర్ ఫాదర్ ఇవ్వాలి అలాగే ఏంయుమరేషన్ జరుగు సమయంలో కొత్త ఓటర్ నమోదు పోలింగ్ స్టేషన్ మార్పు ఫారాలను అనగా ఫారం సిక్స్ కొత్త ఓటర్ కు అడ్రస్ చేంజ్ కు పామ్ 8 ఇవ్వబడును అని శిక్షణ కార్యక్రమంలో సంబంధిత బి ఎల్ ఓ లకు తెలపడం జరిగినది ఇట్టి శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ వంశీ నాయక్ తహశీల్దార్ శైలజ గిర్ధవార్ ప్రవీణ్ సంబంధిత జిపిఓలు పాల్గొన్నారు

## గ్రామ సేవకులకు ఆరోగ్య పరీక్షలు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) జూన్. 22** ఇందల్వాయి మండలంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సేవకులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన ఏఎన్ఎం నిర్మల రాణి ఆశ వర్కర్ జ్యోతి అనంతరం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. గ్రామ సేవకులు ప్రజలకు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని గుర్తిస్తూ వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు ఈ సందర్భంగా గ్రామ సేవకులకు రక్తపోటు బిపి షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు అలాగే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు ఉప సర్పంచ్ ధూమ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలలో గ్రామ సేవకుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. వారి ఆరోగ్యం బాగుంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నిర్మల రాణి ఆశ వర్కర్ జ్యోతి గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ ఉపసర్పంచ్ ధూమ జిపిఓ ప్రభాకర్ కారబర్ శీను కామ్దార్ సాయిలు సాయిలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన మండల కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం

**ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**
**డిసిసి అధ్యక్షుడు ఏలేటి మల్లికార్జున్**





**రామారెడ్డి జూన్ 22 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవా లక్ష్యాలను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేస్తామని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు

**ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ....!**
కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని, నూతన మండల కార్యాలయం పార్టీ కార్యకర్తలకు ఒక బలమైన వేదికగా, ప్రజల సమస్యల పరిష్కారానికి ఒక కేంద్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని అన్నారు.

**ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు మాట్లాడుతూ..!**
ప్రజల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని, రాష్ట్రంలో ప్రజా పాలనను మరింత బలోపేతం చేయడంలో పార్టీ కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రసిద్ధ కాలభైరవ స్వామి దేవాలయానికి వెళ్లి కాలభైరవ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అభివృద్ధి మరింత వేగవంతం కావాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మొగుళ్ళ ప్రవీణ్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ నామాల రవి, గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, జిల్లా నాయకులు రంగు రవీందర్ గౌడ్, అమ్ముల పశు పతి, ఏఎంసీ డైరెక్టర్ రావుఫ్, తూర్పు రాజు, గణేష్, రంజిత్, మహిళా అధ్యక్షురాలు అంజవ్వ, ఇస్సన్నపల్లి సర్పంచ్ దోకి లచ్చయ్య, ఉప సర్పంచ్ రమేష్, ప్రసాద్, జెసిబి శేఖర్, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# గొల్లపల్లి గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు

**20 లక్షల సీసీ రోడ్డు ప్రారంభం,**
**మహిళా శక్తి భవనానికి శంకుస్థాపన**
**కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ**
**ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు**



**రామారెడ్డి జూన్ 22 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ముఖ్య అతిథులుగా హాజరై గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అలాగే మహిళల ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ ఎస్‌హెచ్‌జీ మహిళా శక్తి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గొల్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, గ్రామీణాభివృద్ధికి అంకితమై ఉన్నాయని తెలిపారు. గ్రామస్థులతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు మాట్లాడుతూ..! గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు మహిళా సంఘాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మల్లికార్జున్ మాట్లాడుతూ..!
ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవున్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో నషా ముక్త్ భారత్ సప్తాహ్' కార్యక్రమం

మాదకద్రవ్యాల వ్యసనమే యువత భవిష్యత్తుకు శాపం
అవగాహనే శాశ్వత పరిష్కారం: అధికారులు
విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై విస్తృత అవగాహన
-సుమానాస్పద సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 14446కు సమాచారం ఇవ్వాలని సూచన



**కామారెడ్డి: రూరల్ జూన్ 22 ప్రజా జ్యోతి**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "నషా ముక్త్ భారత్ అభియాన్ -- వికసిత్ భారత్ కి పహచాన్" వారోత్సవాల్లో భాగంగా ఈ రోజు దేవున్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్ దేవుని పల్లి)లో విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడం, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించడం, సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించేలా చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ విక్రమ్ మాట్లాడుతూ, నేటి సమాజంలో కొంతమంది యువత చెడు స్నేహాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, ఆసక్తి, ఒత్తిడి వంటి కారణాలతో మాదకద్రవ్యాల వ్యసనాలకు గురవుతున్నారని తెలిపారు. ఒకసారి మాదకద్రవ్యాలకు బానిసైతే విద్య, ఆరోగ్యం, కుటుంబ జీవితం, ఆర్థిక పరిస్థితి, వ్యక్తిత్వం పూర్తిగా దెబ్బతింటుందని వివరించారు. అలాంటి వ్యసనాలు వ్యక్తిని నేరాల వైపు నడిపించడమే కాకుండా కుటుంబాలను కూడా చిన్నాభిన్నం చేస్తాయని హెచ్చరించారు.
మాదకద్రవ్యాలు తీసుకునే వ్యక్తుల్లో కనిపించే లక్షణాల గురించి కూడా విద్యార్థులకు వివరించారు. ప్రవర్తనలో అకస్మాత్తుగా మార్పులు రావడం, చదువుపై ఆసక్తి తగ్గిపోవడం, కుటుంబ సభ్యులకు దూరంగా ఉండడం, ఆరోగ్య సమస్యలు తలెత్తడం, కోపం, ఆందోళన వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.
విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తమ స్నేహితులను కూడా ఈ దురలవాట్ల నుంచి కాపాడాలని పిలుపునిచ్చారు. అనుమానాస్పదంగా మాదకద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ -- 14446కు సమాచారం అందించాలని అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ప్రతినిధి రాజేందర్, ప్రధానోపాధ్యాయులు గంగాసాగర్, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ వినాయక్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
చివరగా విద్యార్థులు "మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటాం -- ఆరోగ్యవంతమైన, వ్యసన రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తాం" అని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ఉపాధ్యాయులు మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి విద్యార్థి ఒక చైతన్య దూతగా మారాలని, సమాజంలో అవగాహన పెంచేందుకు ముందుండాలని పిలుపునిచ్చారు.

# ప్రజావాణి ఫిర్యాదు సీఈఓపై విచారణ

సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ రాహుల్
ఆధ్వర్యంలో వివరాల సేకరణ



**బాన్సువాడ ఆర్సీ, జూన్ 22,** ప్రజా జ్యోతి బీర్కూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సింగిల్ విండో)లో విధులు నిర్వహిస్తున్న సీఈఓపై ప్రజావాణిలో అందిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. బీర్కూర్ గ్రామానికి చెందిన సింగనీ అశోక్ జిల్లా కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదును పరిశీలించాలని జిల్లా సహకార అధికారి (డీసీఓ) రామ్మోహన్‌రావు ఆదేశాలు జారీ చేయడంతో, బాన్సువాడ సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ రాహుల్ సోమవారం విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై ఫిర్యాదుదారు సింగనీ అశోక్ నుంచి పూర్తి వివరాలు సేకరించారు. సింగిల్ విండో వ్యవహారాలకు సంబంధించిన పలు ఆరోపణలపై సంబంధిత సమాచారాన్ని నమోదు చేసి, వాస్తవ పరిస్థితులపై ఆరా తీశారు. విచారణ అనంతరం సేకరించిన వివరాలతో సమగ్ర నివేదికను సిద్ధం చేసి జిల్లా సహకార అధికారి రామ్మోహన్‌రావుకు సమర్పించనున్నట్లు సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ రాహుల్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై అధికారులు స్పందించి విచారణ చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**నిజాంసాగర్ జూన్ 22 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో చేపడుతున్న సంస్కరణల్లో భాగంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రీ-ప్రైమరీ తరగతులు నిజాంసాగర్ మండలం అచ్చంపేట్ గ్రామంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాన్సువాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ తరగతులను ప్రారంభించి చిన్నారుల విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రీ-ప్రైమరీ తరగతి గదులను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన విద్యా వాతావరణాన్ని పరిశీలించారు. చిన్నారులతో ఆప్యాయంగా మమేకమై వారి అభిరుచులు, నేర్చుకునే విధానాల గురించి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పలకపై అక్షరాలు దిద్దించి విద్యా ప్రయాణానికి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాల్యదశలో అందించే విద్య పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. చిన్నారులకు ప్రారంభ దశ నుంచే నాణ్యమైన విద్య అందించడం ద్వారా వారి మేధో వికాసం, వ్యక్తిత్వ వికాసం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలకు పట్టణ ప్రాంతాల స్థాయిలో విద్యా అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు, మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన బోధన అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రీ-ప్రైమరీ విద్య ద్వారా చిన్నారుల్లో అభ్యాసంపై ఆసక్తి పెంపొందడంతో పాటు భవిష్యత్తులో ఉన్నత విద్యకు బలమైన పునాది ఏర్పడుతుందని వివరించారు. అచ్చంపేట్ గ్రామంలో ప్రారంభమైన ఈ ప్రీ-ప్రైమరీ తరగతులు గ్రామీణ ప్రాంత చిన్నారులకు నాణ్యమైన విద్యను మరింత చేరువ చేయనున్నాయని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సాయి భుజంగరావు, ఎంపీడీవో శివకృష్ణ, ఎంఈఓ తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రజా పండరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వర్ణకార సంఘ సభ్యుల ఎంఆర్ఓకు వినతిపత్రం



**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 22** బీబీపేట మండల కేంద్రంలో స్వర్ణకార సంఘం సభ్యులు మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలి నియమించాలని, జీవో 272ను సవరణ చేసి పటిష్టంగా అమలుపరిచి స్వర్ణకారులను దొంగ బంగారం రికవరీ ల నుండి కాపాడాలని, 50సం.లు దాటిన స్వర్ణకార వృత్తిదారులకు గీత, నేత కార్మికులకు ఇచ్చే విధంగా రూ 5000 పింఛన్ మంజూరు చేయాలని ఇట్టి తమ కోరికలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్, ఆర్ ఐ, స్వర్ణకార సంఘ అధ్యక్షులు రవీందర్ చారి, కార్యదర్శి సంతోష్ చారి, కోశాధికారి శ్రీనివాస్ చారి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

**పోలీసుల ఆపరేషన్ కవచ్ సక్సెస్**

**సదాశివనగర్ ఆలయ చోరీ కేసు ఇద్దరు అంతర్-జిల్లా నేరస్థుల పట్టివేత**

**దేవత వెండి కండ్లు, నగదు, నేరానికి ఉపయోగించిన బైక్ స్వాధీనం**

**తొమ్మిది పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలు..**

**జైలుకెళ్లినా మారని బుద్ధి పోలీసుల ఆపరేషన్ కవచ్'తో మరోసారి జైలుకు!**

**వరాలు వెల్లడించిన ఎస్సై పుష్ప రాజ్**




సదాశివనగర్, జూన్ 22 (ప్రజాజ్యోతి)
కామారెడ్డి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఆపరేషన్ కవచ్" కార్యక్రమం మరో అద్భుతమైన విజయాన్ని సాధించింది. జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు చురుగ్గా సాగుతున్న ఈ ఆపరేషన్ లో భాగంగా, సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దేవాలయ చోరీ కేసును సదాశివనగర్ పోలీసులు గంటల వ్యవధిలో ఛేదించి, ఇద్దరు అంతర్-జిల్లా ఘరానా దొంగలను అరెస్టు చేశారు.

వివరాల్లోకి వెళ్తే...

ఈ నెల 20వ తేదీన సదాశివనగర్ గ్రామంలోని శ్రీ రేణుక మాత ఎల్లమ్మ దేవాలయంలో అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. అమ్మవారి వెండి కండ్లు, చీర, మరియు హుండీతో పాటు అందులోని నగదును అపహరించుకెళ్లారు. ఈ ఘటనపై ఆలయ కమిటీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

'ఆపరేషన్ కవచ్' తో దొరికిపోయిన దొంగలు:

ఈ నెల 20వ తేదీ రాత్రి సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ రేణుక మాత ఎల్లమ్మ దేవాలయంలో చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితులు దొంగతనం అనంతరం సొత్తుతో బయటకు వచ్చే సమయానికి తెల్లవారిపోవడంతో, పోలీసులకు దొరికిపోతామనే భయంతో తాము వచ్చిన హీరో ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్, దేవాలయ హుండీ మరియు అమ్మవారి వెండి కండ్లను సమీపంలోని పొదల్లో దాచిపెట్టి అక్కడి నుంచి పరారయ్యారు.

ఎవరికంట పడకుండా సొమ్ము దాచిన ప్రదేశానికి చేరుకొని ఈ రోజు (22-06-2026) తెల్లవారుజామున సొత్తును తరలించాలనే ఉద్దేశంతో పొదల్లో దాచిన బైక్, హుండీ మరియు ఇతర వస్తువులను తీసుకొని వెళ్లేందుకు ప్రయత్నించారు.

అయితే, జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "ఆపరేషన్ కవచ్" లో భాగంగా సదాశివనగర్ పోలీసులు పద్మాజీవాడి ఎక్స్ రోడ్ వద్ద పటిష్టమైన బ్యారికేడ్లతో ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో బైక్‌పై వస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అనుమానాస్పదంగా గుర్తించి ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేయగా, వారి వద్ద దేవాలయ హుండీ మరియు అమ్మవారి వెండి కండ్లు లభించాయి. అనుమానితులను అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించగా, గుడిలో దొంగతనం చేసింది తామేనని సదరు ఇద్దరు నిందితులు ఒప్పుకున్నారు. దీంతో చోరీ ఘటనలో వారి ప్రమేయం వెలుగులోకి రావడంతో నిందితులు ఉప్పల నాగరాజు, తవటం సంతోష్‌లను పోలీసులు రికవరీ సొత్తుతో పాటు రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నారు..

అరెస్ట్ అయిన నిందితుల వివరాలు:

ఉప్పల నాగరాజు (34), తండ్రి: సుబ్బరాయుడు, నివాసం: కృష్ణాపురం తడిగొట్ల గ్రామం, కడప జిల్లా (ఆంధ్రప్రదేశ్).
తవటం సంతోష్ (30), తండ్రి: రాయమల్లు, నివాసం: ధర్మపురి గ్రామం, జగిత్యాల జిల్లా.

ఘరానా దొంగల హిస్టరీ:

పోలీసుల విచారణలో నిందితులిద్దరూ ఆస్తి సంబంధిత నేరాల్లో ఆరితేరిన పాత నేరస్తులని తేలింది. వీరు గతంలో నిజామాబాద్, మెట్పల్లి, కథలాపూర్, ధర్మపురి, జగిత్యాల, కొడిమ్యాల్, వర్ని, కోరుట్ల, వెల్గటూర్ తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడి జైలుకు కూడా వెళ్లొచ్చినట్లు విచారణలో వెల్లడైంది. జైలు నుండి వచ్చినా వీరి ప్రవర్తన మారకపోగా, మళ్లీ కామారెడ్డి జిల్లాలో చేతివాటం ప్రదర్శించి 'ఆపరేషన్ కవచ్' ఉచ్చులో చిక్కుకున్నారు.

స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు:

ఎల్లమ్మ అమ్మవారి వెండి కండ్లు, చీర, హుండీలోని నగదు రూ.400/- లను మరియు నిందితుల నుంచి దొంగతనానికి ఉపయోగించిన ఒక హీరో ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిల్ (ట్రా 09 దీా 5800), పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కేసు నమోదైన తక్కువ సమయంలోనే శాస్త్రీయ ఆధారాలతో, పక్కా ప్లానింగ్‌తో నిందితులను పట్టుకున్న సదాశివనగర్ పోలీస్ సిబ్బందిని, అధికారులను జిల్లా పోలీస్ జిల్లా ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

# అవినీతికి పాల్పడ్డ ప్రభుత్వ జేసీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడి మీద చర్యలు తీసుకోవాలి...

**ప్రజా జ్యోతి బోధన్. జూన్. 22....**

**నిజామాబాద్ జిల్లా బోధన్ జెఎసి విద్యార్థి సంఘాల డిమాండ్.**



---------------------------------------

ఈరోజు బోధన్ పట్టణంలోని స్థానిక ఆర్డీవో గారికి బోధన్ విద్యార్థి సంఘాల చేసే ఆధ్వరంలో వినతి పతనం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ నాగరాజు ఉ కో కన్వీనర్ సంజయ్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల పాఠశాలలో జేసి లో విద్యార్థులు అధిక సంఖ్యలో విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం 12 నుంచి 18 లక్షల రూపాయలు స్కూల్ మెయింటెనెన్స్ కోసం పాఠశాల ఖాతాలో వేస్తుంది అన్నారు. ఈ నిధులను విద్యార్థుల కోసం మౌలిక వసతుల కోసం ఖర్చు చేయాల్సిన అవసరం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడి పై ఉంటుందని ఈ సందర్భంగా వారు అన్నారు. కానీ ప్రభుత్వ నిధులను తన వ్యక్తిగత ఖాతాలో మార్చుకొని పాఠశాల కోసం విద్యార్థుల కోసం ఖర్చు పెట్టలేదని నిధులను దుర్వినియోగం పరచాడని వారు మండిపడ్డారు. కావున నిధులను దుర్వినియోగం పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము అని అన్నారు. అదేవిధంగా గత నాలుగు సంవత్సరాలు అడ్మిషన్స్ విద్యార్థుల రికార్డులను మాయమైన అని ఊటక నాటకాలు చేయడం ఎంతవరకు సమంజసం అని వారన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు గాని అక్కడున్నటువంటి స్థానిక ఉపాధ్యాయులు నిలదీసినప్పటికీ విద్యార్థి సంఘాలుగా మేము అడిగినప్పుడు వాటికి సంబంధించిన నకిలీ ఆధారాలతో బ్యాంక్ ఆధారాలు చూపెట్టడం జరిగిందని నేను పెయింటింగ్ చేయించిన అని లేదా నేను ఆ పనులు, ఈ పనులు చేయించిన అని ఫేక్ బిల్లులు పెట్టి నేను అంత హై స్కూల్ కి ఖర్చు చేశానని చెప్పడం జరిగిందని కావున మీ ద్వారా సమగ్ర విచారణ జరిపించి బడుగు బలహీనర్గాల విద్యార్థులు మరియు పాఠశాల ఉనికిని కాపాడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామని తెలియజేయడం జరిగింది. కనీసం మౌలిక వసూలు కల్పించకుండా ఇప్పటికి కూడా మరుగుదొడ్లు గాని వాటర్ ఫెసిలిటీ గాని లేకుండా విద్యార్థులు బయట వెళ్ళడం జరుగుతుందని ఇప్పటికైనా నిధులు తిరిగి పాఠశాలకు ఖర్చుపెట్టి విద్యార్థులకు న్యాయం చేకూర్చాలని ఈ సందర్భంగా వారు తెలిపారు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎగ్గొట్టిన పాఠశాల నిధులు మొత్తం కూడా పాఠశాల ఖాతాలో జమ చేసే విధంగా ఎనుకూరి చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘల జీూజ నాయకుల ఎన్.బాలరాజ్, కిరణ్, ప్రశాంత్, రాజన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడుగా రోశీడ్ల గోవర్ధన్ రెడ్డి



**సిరికొండ ( ప్రజా జ్యోతి )**జూన్ 22 ి రికొండ మండలం నూతన కాంగ్రెస్ అధ్యక్షుడిగా,: రొండ్ల గోవర్ధన్ రెడ్డి సిరికొండ మండలం చిన్ని వాల్కోట్ గ్రామ ఉప సర్పంచ్ రోడ్ల గోవర్ధన్ రెడ్డి నియమితులయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అదృష్టాన్నికి రూరల్ ఎమ్మెల్య మిమ్మల్ని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ రూరల్ డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్స్ పార్టీ అధ్యక్షులు నాగేష్ రెడ్డి ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిరికొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామస్తులు పాల్గొన్నారు

# రైతు వేదిక లో విత్తన మేళ

-- ఏవో భాను శ్రీ




రామారెడ్డి జూన్ 22 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విత్తన మేళా కార్యక్రమం సందర్భంగా విత్తన మేళ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ విత్తన మేళా లో సన్న వడ్లు విత్తనాలు, కూరగాయల విత్తనాలు మరియు నానో యూరియా, నానో డి. ఏ.పి లు లభ్యమవుతాయి.రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏవో భాను శ్రీ ,ఏఈఓ రాకేష్ మినుకుల తెలిపారు.


# అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

పోలీసుల ఆపరేషన్ కవచ్ సక్సెస్
సదాశివనగర్ ఆలయ చోరీ కేసు ఇద్దరు అంతర్-జిల్లా నేరస్థుల పట్టివేత
దేవత వెండి కండ్లు, నగదు, నేరానికి ఉపయోగించిన బైక్ స్వాధీనం
తొమ్మిది పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలు..
జైలుకెళ్లినా మారని బుద్ధి పోలీసుల ఆపరేషన్ కవచ్'తో మరోసారి జైలుకు!
వివరాలు వెల్లడించిన ఎస్సై పుష్ప రాజ్
సదాశివనగర్, జూన్ 22 (ప్రజాజ్యోతి)
కామారెడ్డి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఆపరేషన్ కవచ్" కార్యక్రమం మరో అద్భుతమైన విజయాన్ని సాధించింది. జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు చురుగ్గా సాగుతున్న ఈ ఆపరేషన్ లో భాగంగా, సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దేవాలయ చోరీ కేసును సదాశివనగర్ పోలీసులు గంటల వ్యవధిలో ఛేదించి, ఇద్దరు అంతర్-జిల్లా ఘరానా దొంగలను అరెస్టు చేశారు.

వివరాల్లోకి వెళ్తే...

ఈ నెల 20వ తేదీన సదాశివనగర్ గ్రామంలోని శ్రీ రేణుక మాత ఎల్లమ్మ దేవాలయంలో అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. అమ్మవారి వెండి కండ్లు, చీర, మరియు హుండీతో పాటు అందులోని నగదును అపహరించుకెళ్లారు. ఈ ఘటనపై ఆలయ కమిటీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

'ఆపరేషన్ కవచ్' తో దొరికిపోయిన దొంగలు:

ఈ నెల 20వ తేదీ రాత్రి సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ రేణుక మాత ఎల్లమ్మ దేవాలయంలో చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితులు దొంగతనం అనంతరం సొత్తుతో బయటకు వచ్చే సమయానికి తెల్లవారిపోవడంతో, పోలీసులకు దొరికిపోతామనే భయంతో తాము వచ్చిన హీరో ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్, దేవాలయ హుండీ మరియు అమ్మవారి వెండి కండ్లను సమీపంలోని పొదల్లో దాచిపెట్టి అక్కడి నుంచి పరారయ్యారు.

ఎవరికంట పడకుండా సొమ్ము దాచిన ప్రదేశానికి చేరుకొని ఈ రోజు (22-06-2026) తెల్లవారుజామున సొత్తును తరలించాలనే ఉద్దేశంతో పొదల్లో దాచిన బైక్, హుండీ మరియు ఇతర వస్తువులను తీసుకొని వెళ్లేందుకు ప్రయత్నించారు.

అయితే, జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "ఆపరేషన్ కవచ్" లో భాగంగా సదాశివనగర్ పోలీసులు పద్మాజీవాడి ఎక్స్ రోడ్ వద్ద పటిష్టమైన బ్యారికేడ్లతో ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో బైక్‌పై వస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అనుమానాస్పదంగా గుర్తించి ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేయగా, వారి వద్ద దేవాలయ హుండీ మరియు అమ్మవారి వెండి కండ్లు లభించాయి. అనుమానితులను అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించగా, గుడిలో దొంగతనం చేసింది తామేనని సదరు ఇద్దరు నిందితులు ఒప్పుకున్నారు. దీంతో చోరీ ఘటనలో వారి ప్రమేయం వెలుగులోకి రావడంతో నిందితులు ఉప్పల నాగరాజు, తవటం సంతోష్‌లను పోలీసులు రికవరీ సొత్తుతో పాటు రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నారు..

## అరెస్ట్ అయిన నిందితుల వివరాలు:

ఉప్పల నాగరాజు (34), తండ్రి: సుబ్బరాయుడు, నివాసం: కృష్ణాపురం తడిగొట్ల గ్రామం, కడప జిల్లా (ఆంధ్రప్రదేశ్).
తవటం సంతోష్ (30), తండ్రి: రాయమల్లు, నివాసం: ధర్మపురి గ్రామం, జగిత్యాల జిల్లా.
ఘరానా దొంగల హిస్టరీ:
పోలీసుల విచారణలో నిందితులిద్దరూ ఆస్తి సంబంధిత నేరాల్లో ఆరితేరిన పాత నేరస్తులని తేలింది. వీరు గతంలో నిజామాబాద్, మెట్పల్లి, కథలాపూర్, ధర్మపురి, జగిత్యాల, కొడిమ్యాల్, వర్ని, కోరుట్ల, వెల్గటూర్ తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు దొంగతనాలకు






పాల్పడి జైలుకు కూడా వెళ్లొచ్చినట్లు విచారణలో వెల్లడైంది. జైలు నుండి వచ్చినా వీరి ప్రవర్తన మారకపోగా, మళ్లీ కామారెడ్డి జిల్లాలో చేతివాటం ప్రదర్శించి 'ఆపరేషన్ కవచ్' ఉచ్చులో చిక్కుకున్నారు.
స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు:
ఎల్లమ్మ అమ్మవారి వెండి కండ్లు, చీర, హుండీలోని నగదు రూ.400/- లను మరియు నిందితుల నుంచి దొంగతనానికి ఉపయోగించిన ఒక హీరో ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిల్ (ట్రా 09 దీా 5800), పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
కసు నమోదైన తక్కువ సమయంలోనే శాస్త్రీయ ఆధారాలతో, పక్కా ప్లానింగ్‌తో నిందితులను పట్టుకున్న సదాశివనగర్ పోలీస్ సిబ్బందిని, అధికారులను జిల్లా పోలీస్ జిల్లా ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

# భూంపల్లి -- లింగంపల్లి గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

ఆర్టీసీ డీఎంకు వినతిపత్రం అందజేసిన భూంపల్లి గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్

గాంధారి--లింగంపల్లి--భూంపల్లి--కామారెడ్డి వరకు ఆర్డినరీ బస్సులు నడపాలని విజ్ఞప్తి

**కామారెడ్డి రూరల్, జూన్ 22 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని భూంపల్లి, లింగంపల్లి, జనగాం తదితర గ్రామాల ప్రజలకు తక్షణమే ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ భూంపల్లి గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ, భూంపల్లి--లింగంపల్లి స్టేజీల వద్ద ఆర్టీసీ బస్సులు ఆగకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు, వృద్ధులు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా అత్యవసర వైద్య సేవలు, విద్య, ఉపాధి అవసరాల కోసం కామారెడ్డి, బాన్సువాడ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు సరైన రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. గాంధారి--లింగంపల్లి--భూంపల్లి--కామారెడ్డి మార్గంలో ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సును నడపడంతో పాటు భూంపల్లి, లింగంపల్లి స్టేజీల వద్ద ప్రతి బస్సు ఆగేలా చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్ను కోరారు. దీంతో వేలాది మంది గ్రామీణ ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమల్లోకి వచ్చిన తరువాత కామారెడ్డి--బాన్సువాడ మార్గంలో ఆర్డినరీ బస్సులను తగ్గించి, ఎక్స్‌ప్రెస్ బస్సులను ఎక్కువగా నడుపుతున్నారని, దీనివల్ల చిన్న గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్స్‌ప్రెస్ బస్సులు గ్రామ స్టేజీల వద్ద ఆగకపోవడంతో ప్రజలు చాలా దూరం నడిచి వెళ్లాల్సి వస్తోందని చెప్పారు.

గతంలో కామారెడ్డి నుంచి బాన్సువాడ వరకు సుమారు పది ఆర్డినరీ బస్సులు నడిచేవని, ప్రస్తుతం కేవలం నాలుగు మాత్రమే నడుస్తుండడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఆర్డినరీ బస్సుల సంఖ్యను పెంచి భూంపల్లి, లింగంపల్లి, జనగాం గ్రామాల ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన డిపో మేనేజర్ దినేష్ స్పందిస్తూ, కొత్త బస్సులు అందుబాటులోకి వచ్చిన వెంటనే గాంధారి--లింగంపల్లి--భూంపల్లి--కామారెడ్డి రూట్‌లో ఆర్డినరీ బస్సు నడిపేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. అలాగే భూంపల్లి, లింగంపల్లి స్టేజీల వద్ద బస్సులు ఆగే అంశాన్ని కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూంపల్లి గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వరరావు, విట్టల్‌రావు, దత్తురావు, కిషన్‌రావుతో పాటు పలువురు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రవాణా సౌకర్యం ఎంతో కీలకమని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ఈ మార్గంలో ఆర్డినరీ బస్సులను పునరుద్ధరించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# తిమ్మక్‌పల్లిలో బాల గ్రామసభ నిర్వహణ

విద్య, పరిశుభ్రత, బాలల హక్కులు, గ్రామాభివృద్ధిపై విద్యార్థుల అభిప్రాయాల స్వీకరణ

పిల్లల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలి -- సర్పంచ్ గుర్రాల లక్ష్మి

**కామారెడ్డి, రూరల్ జూన్ 22 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలం తిమ్మక్‌పల్లి గ్రామంలో



సోమవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బాల గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధిలో బాలల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, వారి సమస్యలు, అవసరాలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుర్రాల లక్ష్మి మాట్లాడుతూ, నేటి చిన్నారులే రేపటి భారత పౌరులని, వారిలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ప్రజాస్వామ్య విలువలు పెంపొందించేందుకు బాల గ్రామసభలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. పిల్లలు నిర్భయంగా తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలని, గ్రామ అభివృద్ధికి సంబంధించిన మంచి సూచనలు ఇవ్వాలని కోరారు. ఉపసర్పంచ్ గొర్రె పరమేశ్వర్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, ఆరోగ్యకరమైన వాతావరణం, పరిశుభ్రమైన పరిసరాలు కల్పించడం గ్రామపంచాయతీ బాధ్యత అని తెలిపారు. పిల్లల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తిస్థాయిలో అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, బాల గ్రామసభల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచన, సమాజంపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. పాఠశాల పరిశుభ్రత, మొక్కల సంరక్షణ, నీటి పొదుపు, పర్యావరణ పరిరక్షణ, క్రమశిక్షణ, విద్య ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామ కార్యదర్శి గ్రామపంచాయతీ ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుద్ధ్య చర్యలు, తాగునీటి సౌకర్యం, మొక్కల పెంపకం, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలో తాగునీటి సౌకర్యం, పరిశుభ్రత, పాఠశాల అభివృద్ధి, రోడ్ల నిర్వహణ, మొక్కల సంరక్షణ తదితర అంశాలపై తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వాటిని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రాల లక్ష్మి, ఉపసర్పంచ్ గొర్రె పరమేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ కార్యదర్శి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బాలల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తూ గ్రామాభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి సంవత్సరం బాల గ్రామసభలను నిర్వహించి పిల్లల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని గ్రామ ప్రజాప్రతినిధులు నిర్ణయించారు.

# ఎకో టూరిజంలో స్థానిక యువతకు ఉపాధి అవకాశం



**?నందిపేట్ ప్రజాజ్యోతి :** డొంకేశ్వర్ మండలం లోని ఎస్ఆర్ఎస్పీ (రా=న్రా) బ్యాక్‌వాటర్ ప్రాంతంలో ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా, చిన్నాయనం గ్రామానికి చెందిన తొమ్మిది మంది యువకులకు ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రత్యేక శిక్షణ ఇచ్చింది. ?చీXుఎవీ మరియు నిర్మాణ్ ఎన్‌జీఓ సహకారంతో, ఈ యువకులకు హైదరాబాద్‌లో 15 రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. ఇందులో వంట, అతిథులకు సేవలు అందించడం, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు పరిశుభ్రత వంటి అంశాలను నేర్పించారు. ?త్వరలో ఎస్ఆర్ఎస్పీ బ్యాక్‌వాటర్ వద్ద ప్రారంభం కానున్న ఎకో టూరిజం ప్రాజెక్టులో వీరు గైడ్‌లుగా మరియు సిబ్బందిగా పనిచేయనున్నారు. దీని ద్వారా స్థానిక యువతకు ఉపాధి లభించడమే కాకుండా, పర్యాటక ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందని అధికారులు తెలిపారు.

# సిరికొండ నూతన మండల అభివృద్ధి అధికారికి ఘన సన్మానం



**సిరికొండ ( ప్రజాశక్తి )జూన్ 22**
సిరికొండ మండలం నూతన ఎంపీడీవో మహమ్మద్ రిపీ అహ్మద్ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా సోమవారం గ్రామ పంచాయతీ కార్యదర్శులు మండల సిబ్బంది ఘనంగా సన్మానించారు మండలానికి నూతనంగా బాధ్యతలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పూలమాలలు సాల్వతో సత్కరించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మహమ్మద్ రఫీ అహ్మద్ మాట్లాడుతూ మండలంలో అన్ని సమస్యలపై పరిష్కారానికి అందరూ తోడ్పడు ఉండాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిరిపురం మండలం కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు పాల్గొన్నారు

# మన ఊరు -- మన భద్రత, మన బాధ్యత




ఈ రోజు స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో సిరికొండ గ్రామము లో "మన ఊరు -- మన భద్రత, మన బాధ్యత" కార్యక్రమం నిర్వహించబడింది. సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 22 ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం గ్రామ ప్రజల్లో భద్రతాపై అవగాహన పెంపొందించడం మరియు ప్రజల భాగస్వామ్యంతో సురక్షిత సమాజ నిర్మాణానికి ప్రోత్సాహం కల్పించడం. కార్యక్రమంలో పోలీసు అధికారులు ప్రజలకు సైబర్ నేరాలు, మహిళల భద్రత, ట్రాఫిక్ నియమాలు, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, పిల్లల రక్షణ, అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం పొందే విధానం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు తమ పరిసరాలలో అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామ భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని పోలీసులకు తమ సహకారం అందించారు. ప్రజలు కూడా తమ గ్రామ భద్రత కోసం అప్రమత్తంగా ఉండి పోలీసులతో సమన్వయం చేసుకుంటామని తెలిపారు. "సురక్షిత గ్రామం -- సుభిక్ష సమాజం" అనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# అతివేగం ప్రమాదానికి కారణం

--అతివేగంతో వెళుతున్న కారు అదుపుతప్పి మరో వాహనానికి డి





**సదాశివనగర్, జూన్ 22 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం మల్లుపేట్ ఎక్స్ రోడ్ వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది ఎస్సై పుష్పరాజ్ తెలిపిన వివరాల ప్రకారం. హైదరాబాద్ వైపు వెళ్తున్న మహారాష్ట్రకు చెందిన మహీంద్రా శఖఎ300 వాహనం అదుపుతప్పి డివైడర్‌పైకి ఎక్కి, ఎదురుగా నిజామాబాద్ వైపు వెళ్తున్న హ్యుందాయ్ ఆరా కారును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మహీంద్రా శఖఎ300లో ప్రయాణిస్తున్న భార్యాభర్తలకు గాయాలు కాగా, హ్యుందాయ్ ఆరా కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే సదాశివనగర్ పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను తక్షణమే ఆసుపత్రికి తరలించారు. అనంతరం రెండు వాహనాలను రోడ్డుకు పక్కకు తొలగించి ట్రాఫిక్ అంతరాయాన్ని నివారించారు.
ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది అన్నారు.

# ఉరివేసుకొని ఆత్మహత్య





**సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 22 :** సిరికొండ మండలం గడ్కోల్ గ్రామానికి చెందిన దొమ్మటి నితిన్ గౌడ్ నా/శీ రామాగౌడ్, వయస్సు: 27 సంవత్సరాలు, గత కొన్ని రోజులుగా తమకు గ్రామంలో సొంత ఇల్లు లేకపోవడం, అలాగే ఎంబీఏ విద్య పూర్తి చేసినప్పటికీ ఇప్పటి వరకు ఉద్యోగం లభించకపోవడంతో మానసికంగా బాధపడుతూ ఉండేవాడు. ఈ క్రమంలో, తేదీ 22.06.2026 ఉదయం సుమారు 06:45 గంటలకు లొంక గుడికి వెళ్తున్నానని ఇంటి నుండి తన హోండా షైన్ మోటార్‌సైకిల్‌పై బయలుదేరాడు. అనంతరం లొంకతాండ గ్రామం దాటిన తర్వాత రోడ్డుపై తన బైక్‌ను నిలిపివేసి, సమీప అటవీ ప్రాంతంలో ఉన్న టేకు చెట్టుకు చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, సంఘటనపై దర్యాప్తు చేపట్టడం జరిగింది. మృతునికి ఇంకా వివాహం కాలేదు. ఎస్ఐ తెలిపారు

# క్రీడల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

**ఆసిఫాబాద్ :** జిల్లాలో క్రీడల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధపెట్టి తగు చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలదేవి అన్నారు. సోమవారం జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్‌లో కలెక్టర్ హరిత, జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, జిల్లా అటవీ అధికారి బాలమణితో కలిసి అధికారులతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో క్రీడారంగంతో పాటు మైదానాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని జనకాపూర్ క్రీడా మైదానంలో వసతుల కల్పన, కౌటాల మండల కేంద్రంలోని మినీ స్టేడియం అభివృద్ధికి ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా శాఖల వారీగా చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం క్రీడా శాఖ అధికారులతో కలిసి జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లోని క్రీడా మైదానం, ఆదర్శ క్రీడా పాఠశాల మైదానాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా యువజన సేవల శాఖ అధికారి అశ్వక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కోసం రాజంపేట సొసైటీ వద్ద రైతుల ఆందోళన

ఆన్‌లైన్ బుకింగ్ చేసినా ఎరువు అందడం లేదని ఆగ్రహం
సొసైటీ ఎదుట ఉద్రిక్తత
యూరియా కోసం నిరాశ చెందిన రైతు ఆత్మహత్యాయత్నం..
అప్రమత్తమైన పోలీసులు
అడ్డుకుని ప్రమాదం తప్పించారు
ప్రతి రైతుకు యూరియా అందజేస్తాం..
మంగళవారం నుంచి పంపిణీ: తహసీల్దార్ జానకి



**కామారెడ్డి రూరల్, జూన్ 22 (ప్రజా జ్యోతి):** ఖరీఫ్ సాగు పనులు జోరుగా సాగుతున్న వేళ యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆన్‌లైన్‌లో ముందుగానే బుకింగ్ చేసుకున్నప్పటికీ యూరియా అందడం లేదని ఆరోపిస్తూ రాజంపేట మండల కేంద్రంలోని సహకార సంఘం (సొసైటీ) కార్యాలయం వద్ద సోమవారం రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఉదయం నుంచే యూరియా కోసం క్యూల్లో నిల్చున్నా, కొద్దిసేపటికే స్టాక్ అయిపోయిందని అధికారులు చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆన్‌లైన్ యూరియా బుకింగ్ విధానం రైతులకు మరిన్ని ఇబ్బందులు కలిగిస్తోందని వారు విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది రైతులకు ఆన్‌లైన్‌లో బుకింగ్ ఎలా చేయాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీంతో సమయానికి ఎరువులు దొరకక పంటలపై ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు సొసైటీ కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తూ, ప్రత్యేక యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేసి గతంలో మాదిరిగా నేరుగా యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ విధానంలో సాంకేతిక సమస్యలు, అవగాహన లోపం వల్ల నిజమైన రైతులే ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొందరు రైతులు సొసైటీ సీఈఓ వెంకటేశ్వర శర్మను నిలదీసి తమ సమస్యలను వివరించారు. యూరియా కోసం గంటల తరబడి వేచి చూసినా నిరాశే మిగులుతోందని, వ్యవసాయ సీజన్‌లో ఇలాంటి పరిస్థితులు రైతులను తీవ్రంగా కలవరపెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**యూరియా అందక రైతు ఆత్మహత్యాయత్నం..**
ఆందోళన మధ్య తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. రాజంపేట గ్రామానికి చెందిన రైతు కుమ్మరి వెంకట్ యూరియా అందడం లేదనే మనస్తాపంతో సొసైటీ కార్యాలయం ఎదుట పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. రోజుల తరబడి క్యూల్లో నిల్చున్నా యూరియా దక్కకపోవడం, ఆన్‌లైన్ బుకింగ్‌పై సరైన అవగాహన లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురై ఈ చర్యకు పాల్పడినట్లు రైతులు తెలిపారు. అయితే అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీసులు వెంటనే అప్రమత్తమై రైతును అడ్డుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు కూడా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వంపై తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు.

**రైతులకు భరోసా ఇచ్చిన అధికారులు**
సమాచారం అందుకున్న తహసీల్దార్ జానకి, వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీ సీఈఓ వెంకటేశ్వర శర్మ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. రైతుల సమస్యలను ఓపికగా విన్న అధికారులు వారికి భరోసా కల్పించారు. తహసీల్దార్ జానకి మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత లేదని, సరఫరాలో తాత్కాలిక ఇబ్బందులు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న ప్రతి రైతుకు యూరియా అందేలా చర్యలు తీసుకుంటామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. మంగళవారం ఉదయం నుంచి ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న రైతులకు క్రమబద్ధంగా యూరియా పంపిణీ చేపడతామని, రైతులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు వివరించారు. అధికారుల హామీతో రైతులు ఆందోళన విరమించారు. అయితే భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రభుత్వం యూరియా పంపిణీ వ్యవస్థను మరింత సులభతరం చేయాలని, రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, సాగు సీజన్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులను కోరారు.

# గూడెం గ్రామంలో మహిళా గ్రామసభ నిర్వహణ

మహిళల సాధికారతకు గ్రామసభలు కీలకం
సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: సర్పంచ్ యాదగిరి గౌడ్
మహిళల సమస్యలు, గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాలపై విస్తృత చర్చ
పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు, గ్రామస్థులు



కామారెడ్డి, రూరల్ జూన్ 22 ప్రజాజ్యోతి
కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో మహిళల సాధికారత, గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు లక్ష్యంగా మహిళా గ్రామసభను ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై గ్రామంలో నెలకొన్న సమస్యలు, అవసరాలు, అభివృద్ధి కార్యక్రమాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.
సభ ప్రారంభంలో గ్రామాభివృద్ధిలో మహిళల పాత్ర, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, స్వయం సహాయక సంఘాల బలోపేతం, తాగునీటి సమస్యలు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, విద్య, ఆరోగ్యం, పోషకాహారం, మహిళల భద్రత, ఉపాధి అవకాశాలు, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని అన్నారు. గ్రామసభల్లో మహిళలు చురుకుగా పాల్గొని తమ సమస్యలను ధైర్యంగా తెలియజేస్తే వాటి పరిష్కారానికి గ్రామపంచాయతీ తరఫున అన్ని విధాలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన మహిళకు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలు గ్రామంలో ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా, వాటిని ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని గ్రామ పాలకవర్గం తెలిపింది. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మహిళల సూచనలు గ్రామ ప్రగతికి మార్గదర్శకంగా నిలుస్తాయని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ సంఘం అధ్యక్షురాలు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత బలోపేతం కావడానికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. గ్రామంలో మహిళల సంక్షేమం, పిల్లల విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత వంటి అంశాల్లో అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ సంఘం అధ్యక్షురాలు, మహిళలు, గ్రామ పెద్దలు, యువత, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రైతులను మోసం చేసింది



**దండేపల్లి :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రైతులు, ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజత్‌రావు విమర్శించారు. దండేపల్లి మండల కేంద్రంలో సోమవారం స్థానిక నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిన మాటలకు.. అధికారంలోకి వచ్చాక మాట్లాడే మాటలకు ఏమాత్రం పొంతన లేదన్నారు. వడ్లు, మక్క కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం బాధ్యతా రహితంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన రైతులను రాజులను చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి వెన్ను పోటు పొడిచిందన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావుకు దక్కిందన్నారు. దివాకర్‌రావు చేసిన అభివృద్ధి పనులు ప్రస్తుత ఎమ్మెల్యే చేసినట్లు చెప్పుకోవడం సిగ్గు చేటని మండిపడ్డారు. రైతులు పండించిన పంటలకు బస్తాకు 3 నుంచి 5 కిలోల వరకూ కటింగ్ చేసి, రైతుల శ్రమను దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల్లోనూ కాంగ్రెస్ నాయకులు అవినీతికి పాల్పడుతున్నారని, బిల్లుల మంజూరుకు రూ. 50 వేల వరకూ వసూలు చేస్తున్నారని విమర్శించారు. భవిష్యత్తులో మంచిర్యాల గడ్డపై గులాబీ జెండా ఎగరనున్నదని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులకు భయభ్రాంతులకు గురిచేస్తే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రైతులకు వచ్చే పంట సీజన్‌లో యూరియా, నీళ్లు, కరెంటు ఇబ్బందులు లేకుండా చూడాలని, లేదంటే రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇసుక మాఫియా అక్రమాలకు బలైన నిండు ప్రాణం

**భద్రాద్రి కొత్తగూడెం :** అంబులెన్స్కు సైతం దారి ఇవ్వకుండా లారీలను రహదారిపై అడ్డంగా నిలిపడంతో ఒక నిండు ప్రాణం పోయింది. అంబులెన్స్ కు దారి లేకపోవడంతో కుటుంసభ్యులు భుజంపై రోగిని మోసుకెళ్లిన ఘటన ఇది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మణుగూరు మండలం సాంబాయిగూడెం నుండి రామానుజవరం వరకు రహదారిపై అడ్డంగా ఇసుక లారీలు నిలిపారు. అదే మార్గంలో మణుగూరు మండలం దమ్మక్కపేట గ్రామంలో పురుగుల మందు తాగిన వంశీ(35) అనే వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తుండగా, కనీసం అంబులెన్స్కు కూడా ఇసుక లారీలు దారి ఇవ్వలేదు. చివరకు రోగి వంశీని భుజంపై మోసుకుని వెళ్ళే సరికి ప్రాణాలు కోల్పోయాడు. ఇసుక లారీలు రోడ్డును బ్లాక్ చేయడంతోనే వంశీ మృతి చెందాడని చేస్తున్న కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి: ఎమ్మెల్యే

**సూర్యాపేట :** పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జి వీ హాస్పిటల్ ను స్థానిక సభ్యురాలు పద్మావతి రెడ్డి ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె హెల్త్చెకప్చేయించుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూదిన దినాభివృద్ధి చెందుతున్న కోదాడ పట్టణానికి జీ వీ హాస్పిటల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు కోదాడ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మెరుగైన వైద్య సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని డాక్టర్లకు యాజమాన్యానికి సూచించారు. పేదలకు అతి తక్కువ ఖర్చులో నాణ్యమైన వైద్య సేవలను అందించాలన్నారు.వైద్యులు సేవాభావంతో పనిచేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, రాబోయే రోజుల్లో వైద్యం అంటే కోదాడ గుర్తుకు వచ్చేలా పనిచేయాలని గుర్తు చేశారు.జీవి హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది సేవలు అందుబాటులో ఉంటాయని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో , కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి, కాంగ్రెస్ నాయకులు ఎర్నేని బాబు , కారింగుల అంజన్ గౌడ్,అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు ,మున్సిపల్ కౌన్సి లర్లు, కందుల కోటేశ్వరరావు , కాంగ్రెస్ మహిళ నాయకులు కోదాడ టౌన్ లో ఉన్న వివిధ హాస్పిటల్ డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపైన చర్యలు తీసుకోవాలి..

**ఆల్ ఇండియా స్టూడెంట్స్, జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్...**

**జమ్మికుంట :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రైవేట్ పాఠశాలలు జీవో నెంబర్ 42 కి విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి వారి ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని, ఆల్ ఇండియా స్టూడెంట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్, ఈ సందర్భంగా మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, నేడు ప్రైవేట్ పాఠశాలలో ఐఐటి మెడికల్ ఫౌండేషన్ కర్న్యులం ఆక్టివిటీస్ పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ వారి రక్తాన్ని జలగల పిలుస్తున్నారు, అధిక ఫీజుల దోపిడీ మీద ఉన్న ఆలోచన విద్యార్థుల భవిష్యత్తు మీద లేకుండా పోయింది, విద్యదానం చేయాల్సినటువంటి విద్యా సంస్థలు విద్యార్థుల పాలిట శాపంగా మారి వేలాది రూపాయల ఫీజులను దండుకుంటున్నారు, నేడు ప్రైవేట్ విద్యా సంస్థలు డబ్బుల మీద ఉన్నటువంటి వ్యామోహం విద్యార్థుల భవిష్యత్తు మీద లేకుండా పోయింది, ప్రతి విద్య సంవత్సరం విద్యార్థుల మార్కుల పాస్ పర్సంటేజ్ లో మాత్రం విద్యాసంస్థలు పూర్తిస్థాయిలో విఫలమవుతున్నాయి, అధిక ఫీజుల దోపిడీ మీద ఉన్నటువంటి ఆలోచన విద్యార్థులు భవిష్యత్తు మీద ఉంటే బాగుంటుందని, విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించకుండా అధిక ఫీజుల దోపిడికి పాల్పడుతున్నటువంటి పలు ప్రైవేట్ పాఠశాల పైన ఎంక్వయిరీ చేసి శాఖ పరమైనటువంటి చర్యలు తీసుకోవాలని అమ్మ వెంకటేష్, ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు..

## నేటి నుండి విత్తన మేళా-రైతులకు ఆహ్వానం: వ్యవసాయ అధికారి ప్రభావతి:

**రామడుగు :** రామడుగు మండలంలోని అన్ని రైతువేదికలలో రామడుగు దేశ్రాజుపల్లి వెదిర వెలిచాల రంగసాయి పల్లి గోపాలరావు పేట వేదికలలో ప్రభుత్వ నిర్ణయం మేరకు తేదీ 23 మంగళవారం నుండి తేదీ 30 మంగళవారం వరకు విత్తన మేళా నిర్వహించబడునని వ్యవసాయ అధికారి తెలిపారు.ఈ మేళాలో ప్రభుత్వం సూచించిన మేరకు 7 సన్న రకాల సాంబ మసూరి తెలంగాణ సోనా హెచ్ఎంటి సోనా జై శ్రీరామ్ కూనారం సన్నాలు సిద్ధి కేఎన్ఎం 7715 వరి విత్తనాలు అందుబాటులో ఉంటాయని వ్యవసాయ అధికారి తెలిపారు.రైతులు తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ఒకే చోట కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించబడింది.కావున రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తన మేళాలో పాల్గొని తమకు కావలసిన విత్తనాలను కొనుగోలు చేసుకోవలసిందిగా రామడుగు వ్యవసాయ అధికారి ప్రభావతి రైతులను కోరారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి.

**ఆటో కార్మిక సంఘం సిఐటియుమండల గౌరవ అధ్యక్షులు గని శెట్టి డిమాండ్**
**యుద్ధ ముగిసిన ప్రజలకు ఉపశమనం కల్పించని ప్రభుత్వాలు**

**పరవాడ :** పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ముత్యమాంబ ఆటో కార్మిక సంఘంసిఐటియు ఆధ్వర్యంలో సోమవారం పరవాడ మండలం వాడ చీపురుపల్లిలో ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆటో కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షులుగనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ పెరుగుతున్న జీవన వ్యయం, ఇంధన ధరల భారం కారణంగా ఆటో కార్మికులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు (క్రూడ్ ఆయిల్) ధరలు గతంతో పోలిస్తే తగ్గుముఖం పట్టాయని, ప్రపంచవ్యాప్తంగా యుద్ధ ముగిసింది.అయితే తగ్గిన కూడ ఆయిల్ ప్రయోజనాన్ని ప్రజలకు అందించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తగ్గించడంలో ఆసక్తి చూపడం లేదని విమర్శించారు. ప్రజలపై పన్నుల భారం మోపడం ద్వారా ప్రభుత్వాలు భారీ ఆదాయం పొందుతున్నాయని, కానీ ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్‌పై విధిస్తున్న పన్నులను తగ్గించి ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెరుగుదల ప్రభావం కేవలం వాహనదారులపైనే కాకుండా వ్యవసాయం, రవాణా, చిన్న వ్యాపారాలు, నిత్యావసర వస్తువుల ధరలపై కూడా పడుతోందన్నారు. ఆటో కార్మికుల పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతోందని పేర్కొన్నారు. రోజంతా కష్టపడి పనిచేసినా ఇంధన ఖర్చులు, వాహనాల నిర్వహణ వ్యయాలు, విడిభాగాల ధరలు పెరగడంతో కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందన్నారు. బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల నుంచి తీసుకున్న రుణాల వాయిదాలు చెల్లించలేక అనేక మంది ఆటో కార్మికులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారని తెలిపారు. వంటగ్యాస్ ధరల పెరుగుదలతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు కూడా నిరంతరం పెరుగుతుండటంతో సామాన్య ప్రజల జీవనం దుర్భరంగా మారిందని పేర్కొన్నారు. ప్రజల ఆదాయాలు పెరగకపోయినా జీవన వ్యయం మాత్రం రోజురోజుకూ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధన ధరలను తగ్గించడంతో పాటు ఆటో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, బీమా, పెన్షన్, ఆరోగ్య భద్రత, ప్రమాద బీమా వంటి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను



# 112వ చిత్రానికి ముహూర్తం ఖరారు

అగ్ర కథానాయకుడు బాలకృష్ణ వరుసగా సినిమాల్ని పట్టాలెక్కిస్తున్నారు. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న 111వ సినిమా చిత్రీకరణ ఇటీవలే మొదలైంది. ముంబయి నేపథ్యంలో సాగే ఈ కథలో బాలకృష్ణ శక్తివంతమైన గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించబోతున్నారు. ఇదిలావుండగా బాలకృష్ణ 112 చిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ సంచలన కాంబినేషన్‌పై ఇప్పటికే భారీ హైప్ క్రియేట్ అయింది. ఈ సినిమాను ఎస్ఎల్‌వీ సినిమాస్, యువసుధ ఆర్ట్స్ పతాకాలపై సుధాకర్ చెరుకూరి, సుధాకర్ మిక్కిలినేని నిర్మించబోతున్నారు. ఈ చిత్రాన్ని ఈ నెల 25న ఏపీ రాజధాని అమరావతి సమీపంలోని వెంకటాయపాలెం టీటీడీ ఆలయంలో ఘనంగా ప్రారంభించబోతున్నామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో ప్రకటించనున్నారు




# అతనికే అప్పగించండి!

సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే తారల్లో శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీకపూర్ ముందు వరుసలో ఉంటుంది. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ముద్దుగుమ్మ పెట్టిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పింక్ కలర్ నైట్ సూట్‌లో ఉన్న ఓ ఫొటోని ఇన్‌స్టాలో పోస్ట్ చేసి, దాని కింద.. 'ఒకవేళ నేను తప్పిపోతే.. దయచేసి శిఖర్ పహారియాకు నన్ను అప్పగించండి' అంటూ ఓ చమత్కారమైన సందేశాన్ని పొందుపరిచింది జాన్వీ. ప్రస్తుతం ఈ పోస్ట్‌పై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. 'ఎంతో ముద్దుగా ఉంది' అంటూ ఒకరు కామెంట్ చేస్తే, 'రిలేషన్‌షిప్ గోల్స్' అంటూ మరొకరు అభినందించారు. జాన్వీ, శిఖర్ పహారియా గత కొంతకాలంగా రిలేషన్‌లో ఉన్న విషయం విదితమే. అయితే, ఈ బంధాన్ని అధికారికంగా మాత్రం వారు ధృవీకరించలేదు. గతంలో 'శిఖర్' అనే పేరున్న నెక్లెస్‌ని జాన్వీ ధరించి కనిపించడం, శిఖర్ కూడా జాన్వీ నటించిన సినిమాలను సోషల్ మీడియా వేదికగా ప్రశంసించడం, వీటితోపాటు గత ఏడాది జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో జాన్వీతో కలిసి శిఖర్ కూడా సందడి చేయడం.. ఇవన్నీ వీరి రిలేషన్ రూమర్స్‌కి బలాన్ని చేకూర్చాయి. జాన్వీ రీసెంట్ పోస్ట్‌తో అది రూఢీ అయ్యింది.



# భాగ్యనగరిలో మెగా హంగామా

అగ్ర హీరో చిరంజీవి ఫుల్ యాక్షన్ మోడ్‌లో ఉన్నారు. ప్రస్తుతం ఆయన కేఎస్ రవీంద్ర(బాబీ) దర్శకత్వంలో తన 158వ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ప్రతిష్టాత్మక కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ చిత్రం ఇటీవలే పొల్లాచ్చిలో కీలక షెడ్యూల్‌ని పూర్తి చేసుకున్నది. సోమవారం నుంచి హైదరాబాద్‌లో కొత్త షెడ్యూల్ మొదలైంది. షెడ్యూల్‌కీ షెడ్యూల్‌కీ ఎక్కువ గ్యాప్ తీసుకోకుండా యమస్పీడ్‌లో షూటింగ్‌ని కానిచ్చేస్తున్నారు దర్శకుడు బాబీ. దానికి మెగాస్టార్ కూడా కావాల్సినంత సహకారం అందిస్తున్నారు. ఈ తాజా షెడ్యూల్‌లో చిరంజీవితోపాటు ప్రధాన తారాగణమంతా పాల్గొంటున్నారు. సినిమాలోని కీలకమైన టాకీ పార్ట్‌ని ఈ షెడ్యూల్‌లో పూర్తి చేయనున్నారు. ఇదిలావుంటే.. తాజాగా పొల్లాచ్చీ షెడ్యూల్‌కి సంబంధించిన విశేషాలను తెలియజేస్తూ ఓ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. అక్కడ కొంత టాకీతోపాటు యాక్షన్ సీక్వెన్స్ కూడా తీసినట్టు ఈ వీడియో చూస్తే తెలుస్తున్నది. బ్లాక్‌బస్టర్ 'వాల్తేరు వీరయ్య' తర్వాత చిరు-బాబీ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ప్రెస్టేజియస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో చిరంజీవి పాత్ర రెండు విభిన్నకోణాల్లో సాగుతుందని ఇన్‌సైడ్ టాక్. చిరంజీవి కూతురుగా అనస్వర రాజన్ నటిస్తున్న ఈ సినిమాలో నివేద పేతురాజ్ ప్రత్యేక పాత్ర పోషిస్తున్నది. హీరోయిన్, ఇతర నటీనటుల వివరాలు ప్రకటించాల్సివుంది. ఈ చిత్రానికి కెమెరా: విజయ్ కార్తీక్ కన్నన్, సంగీతం: తమన్.




# కొత్తవారికి అవకాశాలు కల్పిస్తాం!

తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎఫ్‌సీసీ) నిర్వహించిన 'టీఎఫ్‌సీసీ షార్ట్ ఫిలిం అవార్డ్స్ 2026' ప్రదానోత్సవం ఆదివారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. టీఎఫ్‌సీసీ ఛైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జ్యూరీ ఛైర్మన్, నటి ఇంద్రజ విజేతలకు అవార్డులను ప్రదానం చేశారు. శ్రీనుగాడి సైకిల్ స్టోరీ, సైబర్ స్లేవరీ, మాతృదేవోభవ షార్ట్ ఫిల్మ్‌లు వరుసగా ఉత్తమ, ద్వితీయ, తృతీయ చిత్రాలుగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి 12 ఏళ్లయిన సందర్భంగా ఈ అవార్డులను అందజేశామని అన్నారు. కేవలం 15రోజుల వ్యవధిలోనే ఈ కాంటెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించామని, 60కిపైగా ఎంట్రీలు వచ్చాయని, విజేతలకు ఇండస్ట్రీలో అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నిస్తామని ఆయన చెప్పారు. వచ్చే ఏడాది మరింత భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, నగదు బహుమతుల్ని కూడా పెంచుతున్నామని ప్రతాని రామకృష్ణ గౌడ్ పేర్కొన్నారు. కొత్త ప్రతిభను ప్రోత్సహించాలనే గొప్ప లక్ష్యంతో ఆర్.కె.గౌడ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని, అద్భుతమైన స్పందన లభించిందని జ్యూరీ ఛైర్మన్ ఇంద్రజ ఆనందం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో టీఎఫ్‌సీసీ వైస్ ప్రెసిడెంట్ గురురాజ్, ఫైట్ మాస్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967